గురువారం 03 అక్టోబరు 2024ం
ఈ-పేపర్ తెలుగు డైలీ
# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను
RNI NO T/TG/2024/1093
Cell : 7013794396


అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com






దారుణం..ఆడపిల్ల పుట్టిందని గోడకేసి కొట్టి చంపిన తండ్రి 3లో



చంద్రయాన్-4 ద్వారా చంద్రుడి నుంచి మట్టి.. ఇస్రో ప్లాన్ వింటే ఆశ్చర్యపోతారు! 3లో




3 గంటల్లో ఏకంగా రూ. 4 లక్షల సంపాదన.. ఎలాగో తెలిస్తే షాకే...? 3లో



చీపురుపట్టి ఊడ్చిన ప్రధాని మోదీ.. గాంధీ జయంతి వేళ స్వచ్ఛత కార్యక్రమం 3లో

### ఓ దిక్కు కూల్చివేతలు.. మరోదిక్కు నిర్వాసితుల తిట్ల పురాణాలు..

# కాకరేపుతున్న మూసీ బ్యూటిఫికేషన్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 1: మూసీ బ్యూటిఫికేషన్ రాష్ట్ర రాజకీయ మంటలు రేపుతోంది. సుందరీకరణ చేసి తీరుతామని అధికార పార్టీ కుండబద్దలు కొట్టి చెప్తుంటే.. పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లు కూల్చి ఎలా ముందుకు వెళ్తారో తాము చూస్తామంటూ విపక్షాలు సవాల్ విసురుతున్నాయి.**

**మూసీ సుందరీకరణ..**

రాష్ట్ర రాజకీయాల్లో కాక రేపుతున్న మూసీ సుందరీకరణ అంశం కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ గా మారిపోయింది. నార్సింగి టు నాగోల్. 55 కిలోమీటర్ల మేర రూపురేఖలు మార్చి కమర్షియల్ హబ్‌గా మార్చుతామని అంటోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ క్రమంలో ఆక్రమణలను తొలగించేందుకు సిద్ధమైంది. సుందరీకరణ పనుల్లో భాగంగా చాదర్‌ఘాట్ మూసీ పరిధిలో నదీ గర్భంలో ఉన్న ఇండ్లను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇక్కడ ఉన్న 140 నిర్వాసిత కుటుంబాలను చంచల్‌గూడ డబుల్ బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్లలోకి తరలించారు.. అయితే సర్కారు చర్యలపై ప్రతిపక్షాలు కన్నెర్ర చేస్తున్నాయి. ఇది అభివృద్ధినా? పేదలను రోడ్డు మీద వేయడమా అని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నేడు గురువారం ఎల్బీ నగర్‌లో పర్యటిస్తా.. ఎవరో అడ్డుకుంటారో చూస్తా అంటూ సవాల్ విసిరారు. మూసీ ప్రాజెక్టు రాహుల్ డైరెక్షన్‌లో నడుస్తుందన్నారు. కర్ణాటక సీఎం స్కాంలో ఇరుకున్నారు. అక్కడ డిప్యూటీ సీఎం డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే తెలంగాణ నుంచి బంగారు బాతుగా మూసీ ప్రాజెక్టును ఎంచుకున్నారని కేటీఆర్ విమర్శించారు. కూల్చివేతల గందరగోళ వాతావరణంతో తెలంగాణలో పండుగ సందడే లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై మా విజన్ ఏంటనేది.. రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామంటున్న కేటీఆర్, ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రభుత్వం దగ్గర డీపీఆర్ కూడా లేదంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కేసీఆర్ గతంలో 3 గంటల ప్రజెంటేషన్ ఇచ్చారు. మూసీపై ప్రభుత్వం 3 నిమిషాల వివరణ ఇవ్వగలదా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే మూసీ విషయంలో రాహుల్‌గాంధీని లాగడమెందుకు? ఏమైనా ఉంటే లోకల్‌గా మనం.. మనం చూసుకుందామంటున్నారు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయని కారణంగానే ప్రభుత్వం కక్ష కట్టిందని ఆరోపిస్తోంది బీఆర్ఎస్. దీనికి కౌంటర్ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌పై ఏ పార్టీకి ప్రేమ ఉందో ప్రజలకు తెలుసన్నారు. కక్ష కట్టింది కాంగ్రెసా? బీఆర్ఎస్సా? అని ప్రశ్నించారు. మరోవైపు, కూల్చివేతలను అడ్డుకుని తీరుతామని అంటున్నారు కమలం పార్టీ నేతలు. లక్షన్నర కోట్లతో సుందరీకరణ అవసరమా? అంత బడ్జెట్ భరించే శక్తి రాష్ట్రానికి ఉందా? కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. అక్బరుద్దీన్‌తో కలిసి లండన్ వెళ్లి లండన్ మాదిరి చేస్తామంటే ఎలా కుదురుతుందని ప్రశ్నిస్తున్నారు. రోడ్లు వేసి, నీళ్లు ఇచ్చి, అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే కూలుస్తా అంటే ఎలా అంటున్నారు కిషన్ రెడ్డి. మూసీకి రిటైనింగ్ వాల్ కడితే సరిపోతుదంటున్న కేంద్ర మంత్రి.. కూల్చివేతలను అడ్డుకొని తీరుతామని అంటున్నారు.

మూసీ బాధితులకు చంచల్‌గూడలో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను స్థానిక ఎంఐఎం ఎమ్మెల్యే బలాల తనిఖీ చేశారు. అక్కడ ప్రజలకు ఎలాంటి వసతులు కల్పించారన్న దానిపై ఆరా తీశారు. బాధితులందరికి అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి. అలా కాకుండా ఇల్లు కూలుస్తామంటే ఒప్పుకునేది లేదంటున్నారు. సో.. ఇప్పుడు మూసీ అంశం హైదరాబాద్ దాటి.. తెలంగాణ జిల్లాలకు వెళుతోంది. అయినా ప్రభుత్వం ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామంటోంది. కాని విపక్షాలు మాత్రం పేదలు ఇళ్లు కూల్చితే అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాయి.

## దుండిగల్‌లో దత్త మండపాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 1: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుండిగల్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో దత్త మండపాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. మైసూర్‌లో జరగాల్సిన దసరా నవరాత్రి ఉత్సవాలు.. స్వామీజీ ఇక్కడ నిర్వహించడం సంతోషమని, ఇటువంటి పరిణామం చోటు చేసుకోవడం తెలంగాణకు శుభసూచకమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అలాగే తాను 'గతంలో ఇదే ప్రాంతానికి ఎంపీగా ఉన్నానని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యే అవకాశం వచ్చిందన్నారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమం వేగంగా అభివృద్ధి చెంది.. ప్రపంచ పర్యాటక ప్రాంతంగా ఎదిగి, రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడాలని.. కోరుకుంటున్నట్లు తెలిపారు. కాగా అంతకు ముందు ఆశ్రమానికి వచ్చిన సీఎంకు అర్చకులు వేద మంత్రాలతో ఘన స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో సీఎం తో పాటు మంత్రి శ్రీధర్ బాబు, గణపతి సచ్చిదానంద స్వామీజీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ బుల్లెట్ రైలు తరహా వ్యవస్థలు తేవాలి!

### డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 1: తెలంగాణలో పెట్టుబడులే ప్రధాన లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విదేశీ పర్యటనలో ఉన్నారు. వివిధ దేశాల్లో ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని వారిని ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జపాన్ లో పర్యటిస్తున్న ఆయన తోషిబా కంపెనీ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా అభిమానులతో పంచుకుంటూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై జపాన్‌లోని తోషిబా ప్రతినిధులతో ఏర్పాటైన ఉత్పాదక సమావేశం ముగిసిందని, తెలంగాణలో ఫ్యూయల్ సెల్ పరిశ్రమలను స్థాపించడానికి జపాన్ కంపెనీలను ఆహ్వానించామని తెలిపారు. అలాగే మన రాష్ట్రం గ్రీన్ ఎనర్జీతో ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మారడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. పెద్ద-స్థాయి సోలార్ ప్లాంట్లు, ఇంధన సెల్ టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీలు, విద్యుత ఉత్పత్తి మరియు నిల్వ పరిష్కారాలు వంటి పలు అంశాలలో తోషిబా కంపెనీతో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అలాగే జపాన్ బుల్లెట్ రైళ్లు ప్రపంచవ్యాప్తంగా ప్రజా రవాణాకు ఒక నమూనాగా ఉందని, తెలంగాణలోనూ ఇలాంటి వ్యవస్థలను అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే శాఖను అభ్యర్థిస్తానని చెప్పారు. అంతేగాక రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ బస్సులను త్వరలో ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని భావిస్తున్నామని, తెలంగాణలో స్థిరమైన రవాణా కోసం మా నిబద్ధతను మరింత ముందుకు తీసుకువెళతామని ం భట్టి స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో మరో రెండురోజులు వానలు.. 24 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 1: తెలంగాణలో రాగల రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసేందుకు అవశాలున్నాయని తెలిపింది. గురువారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు ఛాన్స్ ఉందని వివరించింది.

## ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్ :కేటీఆర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 1: సీఎం రేవంత్ రెడ్డి చేపట్టింది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై డీపీఆర్ కాదు.. ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..? అని కేటీఆర్ నిలదీశారు. మూసీపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను అని తెలిపారు. మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదన్నారు. మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు. అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సీఎం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు అని కేటీఆర్ విమర్శించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ అనుమతి ఇచ్చారు. రేవంత్ రెడ్డి కాదు.. రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు. రాహుల్ వెనుకుండి పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తున్నారు. కేవలం డబ్బుల కోసమే మూసీ ప్రాజెక్టును రాహుల్ చేపట్టారు. బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు..? మూసీ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్‌కు ఇస్తారో త్వరలో బయటపెడుతా. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి.. కానీ బాధితుల కష్టాలు పట్టవా..? అని కేటీఆర్ నిలదీశారు.

## వారి తీరు దుర్మార్గం.. స్వచ్ఛభారత్ ప్రోగ్రామ్ లో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఫైర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 1:స్వచ్ఛభారత్ అనేది ప్రభుత్వ కార్యక్రమం కాదని ఇది ఓ ప్రజా ఉద్యమం అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ప్రజలందరి సహకారంతోనే దేశంలో స్వచ్ఛత సాధించగలమన్నారు. జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి బుధవారం సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికులతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. గతంలో స్వచ్ఛత విషయంలో ప్రజల భాగస్వామ్యం లేకపోవడంతో ప్రభుత్వం, పారిశుద్ధ్య కార్మికులు ఎంత పని చేసినా విజయవంతం కాలేదని ఈ విషయాన్ని గ్రహించిన ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్ల క్రితం ప్రజలను భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ అనేది ఒక రోజు కార్యక్రమం కాదు. వ్యక్తిగతంగా ఎవరికి వారు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.



## ఎంగిలి పూల బతుకమ్మతో పూల పండుగ షురూ...

### ఆడిపాడుతున్న ఆడపడుచులు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 1: పూలను కొలిచే పుణ్యమైన బతుకు పండుగ ప్రారంభమైంది. వికసించిన పూలన్నీ అందంగా సింగారించుకుని.. తొమ్మిదొద్దులు సంబురంగా ఆడబిడ్డల ఆటపాటలతో కనువిందు చేసే వేడుకలు సిద్ధమయ్యాయి. పుడమి తల్లి పచ్చగా మెరిసే క్షణాల్లో తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా భావిస్తున్న పూల పండుగ బతుకమ్మ.. నేటి నుండి ప్రారంభమైంది. తెలంగాణ పూల సింగిడి బతుకమ్మ సంబరాలు ఆరంభమయ్యాయి. పూలతో దేవుడిని కొలిచే ఇలలో.. ఆ పూలనే దేవతగా కొలిచే ఏకైక పండుగ బతుకమ్మను తెలంగాణ వ్యాప్తంగా ఆడబిడ్డలు షురూ చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

### బాపూఘాట్ వద్ద గవర్నర్, సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు








ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 1: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్?హౌజ్‌లోని బాపూఘాట్‌లో ప్రముఖులు నివాళు లర్పించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు జాతిపితకు పుష్పాంజలి ఘటించారు. నేటి తరానికి గాంధీ సిద్ధాంతాలు ఆచరణీయమన్న గవర్నర్ మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారానికి అందరూ పాటుపడాలని కోరారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పీసీసీ చీఫ్ మహేశ్?కుమార్ గౌడ్‌తో కలిసి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి బాపూఘాట్‌లో మహాత్ముడికి నివాళులర్పించారు. గాంధీజీ చూపిన బాటలో నేటితరం నడవాలని సీఎం ఆకాంక్షించారు. జాతిపిత సిద్ధాంతాలు, ఆశయాలు యువతకు ఆచరణీయమని కొనియాడారు. బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అసెంబ్లీ ఆవరణలో గాంధీ విగ్రహానికి మండలి ఛైర్మన్ గుత్తాసుఖేందర్ రెడ్డి, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ సభాపతి మధుసూదనాచారి, ఎమ్మెల్సీ ఎల్.రమణ తదితరులు నివాళు లర్పించారు. తెలంగాణ భవన్?లో గాంధీ చిత్ర పటానికి నివాళులు : మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్?లో గాంధీ చిత్ర పటానికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నివాళులర్పించారు. హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయంలో జరిగిన గాంధీ జయంతి కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొని నివాళు లర్పించారు. సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులోని మహాత్ముడి విగ్రహానికి మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

# ముగిసిన ట్రస్మా పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు




ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 2: సైన్స్ అకాడమీ సంస్థ సహాయత ట్రస్ట్, తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ల సంయుక్త ఆధ్వర్యంలో సి టెక్ మహింద్రా ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో హైదరాబాద్ నారాయణగూడ సైన్స్ అకాడమీ ప్రాంగణం లో గత సెప్టెంబర్ నెల 26 నుండి 5 రోజుల పాటు నిర్వహించిన సైన్స్ ప్రాక్టికల్స్ శిక్షణ తరగతులు ముగిశాయి. పలువురు ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగతులలో ఉత్సాహంగా పాల్గొనగా ఈ తరగతుల వల్ల అనేక కొత్త విషయాలను, భోదాన పద్ధతులను నేర్చుకున్నామని శిక్షణ తీసుకొన్న పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, జనగాం, మెహబూబాబాద్ జిల్లాల నుండి ట్రస్మా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సైన్స్ అకాడమీ సంస్థాపకులు లతీఫ్, రిసోర్స్ పర్సన్ సత్యానంద్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మాధుసూదన్ తదితరులు ఈ ముగింపు కార్యక్రమానికి హాజరై శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేశారు.







# బతుకమ్మ ఉత్సవాలకు వేళాయెరా!

## ప్రపంచంలోనే అతిపెద్ద బతుకమ్మ..

## ఆడి పాడిన స్టూడెంట్స్, టీచర్స్

ఇయ్యాల్టి న్యూస్, జనగామ, అక్టోబర్ 2: తెలంగాణలోని ఊరు వాడ, పల్లెలు పట్టణాలు బతుకమ్మ సంబరాలకు సిద్ధమవుతున్న వేల ఆ భారీ బతుకమ్మ హాట్ టాపిక్ గా మారింది. 36.2 అడుగుల ఎత్తుతో అతిపెద్ద బతకమ్మ తయారుచేసిన ఆ పాఠశాల నిర్వాహకులు సరికొత్త రికార్డు సొంతం చేసుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం పట్టే బతుకమ్మ సంబరాలకు వేళాయింది. ఆడపడుచులంతా అత్యంత కన్నుల పండువగా బతుకమ్మ సంబరాలు జరుపు కుంటున్నారు. అయితే తీరొక్క పూలతో గోపురంలా పేర్చే బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా కొన్ని ప్రత్యేకతలు సరికొత్త రికార్డులు సొంతం చేసుకుంటున్నాయి.జనగామ జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో ముందస్తుగా మంగళవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయురాల్లు తయారు చేసిన 36.2 అడుగుల భారీ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒక రోజంతా శ్రమించి 700 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి 36.2 అడుగులతో భారీ బతుకమ్మను తయారీ చేశారు. ఈ భారీ బతుకమ్మ వద్ద ఆటపాటలతో ముందస్తుగా అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద బతుకమ్మగా ప్రత్యేక గుర్తింపు సాధించింది. గతంలో ఉన్న 31 అడుగుల బతుకమ్మ రికార్డును బ్రేక్ చేసి వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకుంది. పాఠశాల యాజమాన్యానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు సర్టిఫికెట్ ను అందించి సన్మానించారు.

# అప్పుడు ఆయన బెదిరించాడు.. ఇప్పుడు ఈయన బెదిరిస్తున్నాడు

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 2: మూసీ పరివాహక ప్రాంతాలను సందర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం అంబర్ పేట గోల్నాక డివిజన్ అంబేద్కర్ నగర్ మూసీ నివాసిత ప్రాంతాల ప్రజలను కలిసిన ఆయన ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...అప్పులు చేసి, ఏళ్ల తరబడి కష్టార్జితంతో ఇళ్లు కట్టుకున్నారని తెలిపారు. 25, 30 ఏండ్ల క్రితమే నిర్మాణాలు చేశారని, అన్ని రకాల సదుపాయాలు కల్పించారని చెప్పారు. ఎప్పటి నుంచో పన్నులు, కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నారని, ఇప్పుడొచ్చి ఇళు కూలగొడతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వాలి గానీ, కూల్చడం ఏంటని నిలదీశారు కిషన్ రెడ్డి. మూసీ సుందరీకరణ పేరుతో మోసం చేసే ప్లాన్‌ను కేసీఆర్ మొదలుపెట్టారని, అప్పట్లోనే దానికి కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆనాడు కేసీఆర్ బెదిరిస్తే, ఇప్పుడు రేవంత్ రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ బెదిరింపులకే లొంగలేదు, రేవంత్‌కు బెదురుతామా అంటూ వ్యాఖ్యానించారు. బస్తీల్లోకి బుల్డోజర్ వచ్చినా, గడ్డపార పెట్టినా ఊరుకోమని హెచ్చరించారు. బస్తీల్లో చాలామంది కిరాయికి ఉంటున్నారని, వారికి ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్లు అని ఊరించారని చివరకు టోపీ పెట్టారని విమర్శించారు. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ సాధ్యమా అని ప్రశ్నించిన కేంద్రమంత్రి, అన్ని డబ్బులు ఉన్నాయా అని అడిగారు. లేనిపోని మాటలతో ప్రజలను భయపెట్టడం కరెక్ట్ కాదని, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లోనే కబ్జాకోరులు ఉన్నారని విమర్శలు చేశారు.



అంబర్ పేట డివిజన్ రాజయ్య గల్లీలో బుధవారం రాత్రి ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీనియర్ జర్నలిస్టు జె.పుండరీ చారి సతీమణి జూలూరు శ్రీదేవి, పోలోజు స్వరూపారాణి, కన్నె గాని హిందూ, స్రవంతి , ఉష, రేణుక, లావణ్య, శారద, జూలూరు కావ్య శ్రీ, కన్నె గాని లహరి, గౌతమి, పోలోజు వకులాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 2



టీజీఎస్ ఆర్టీసీ మేడ్చల్ డిపోలో కంట్రోలర్ గా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన సందర్భంగా బుధవారం అంబర్ పేట గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ కు చెందిన నోముల స్వామిగౌడ్ దంపతులను సన్మానిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్, జైస్వాల్ గార్డెన్ అధ్యక్షుడు, బీజేపీ నేత చింతల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 2




జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం అంబర్ పేట గాంధీ బొమ్మ వద్ద ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బి.వెంకట్ రెడ్డి, చంద్రమోహన్, మో శ్రీరాములు ముదిరాజ్, అఫ్రోజ్ పటేల్, మిర్యాల రవీందర్, మిర్యాల శ్రీను, దిలీప్ రాజ్, శ్రీను , వెంకట్ రాజు, బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 2

మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని అంబర్ పేట డివిజన్ సీవరేజ్ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట వద్ద గాంధీ విగ్రహం వద్ద బీజేపీ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్ గౌడ్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దాసోజు నాగభూషణం చారి, నాయకులు యశ్వంత్ , భిక్షపతి, కృష్ణముదిరాజ్ తదితరులు ఉన్నారు.


– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 2






గాంధీ జయంతి పురస్కరించుకొని బుధవారం బాగ్ అంబర్ పేట డివిజన్ రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పాల్గొని పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ మారుతీ దివాకర్, ఏఎంహెచ్ వో హేమలత, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు తిరుపతి నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 2



గాంధీ జయంతి సందర్భంగా బుధవారం గోల్నాకలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో డీఎంసీ మారుతీ దివాకర్, ఏఎంహెచ్ వో హేమలత తదితరులతో కలసి పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తదితరులు

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 2



# మూసి నివాసితులకు అండగా ఉంటాం: సీపీఎం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 2:** మూసీ నివాసితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం అంబర్ పేట నియోజకవర్గం కాచిగూడ కృష్ణానగర్, గోల్నాక లంక మూసి పరివాహక ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మూసీ సుందరీ కరణ పేరుతో పేద ప్రజలను సిటీ బయటకి పంపించి ఫోర్త్ సీటీ పేరుతో బడాబడా కార్పొరేట్ సంస్థలకు ఈ భూమిని అప్పజెప్పి షాపింగ్ మాల్స్, గార్డెన్లు, స్కై వేలు, షిప్పులు, ఓడలు, స్టార్ హెూటల్స్ కట్టి అభివృద్ధి చేయాలని చూస్తుందన్నారు. అయితే తాము మూసీ సుందరీకరణను స్వాగతిస్తాన్నామని , అదే విధంగా మూసీ మురికి ప్రాంతంలో నివాసముంటున్న పేద ప్రజలను రోడ్డు పాలు చేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి.నరసింహారావు , నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్, నగర కార్యవర్గ సభ్యులు ఎం.మహేందర్, అంబర్ పేట జోన్ కమిటీ సభ్యులు జి. రాములు, బి.సుబ్బారావు, ఎల్.సోమయ్య, షబానా, వరలక్ష్మి, అఖిల్, లలిత, రైస్, ఏసు, రమేష్, బస్తీవాసులు మల్లేష్ గౌడ్, ఉమాదేవి, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS
Local 2 Global

https://epaper.eyyaltynews.com/

గురువారం 03 అక్టోబరు 2024



# మహాత్ముడికి నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 1:గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ నివాళులర్పించారు. బుధవారం ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లిన వారు మహాత్ముడికి అంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు బాపూజీకి నివాళులర్పించారు. ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ దన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఢిల్లీ ఎల్జీ వీకే సక్సెనా, ఢిల్లీ సీఎం అతిశీ రాజ్‌ఘాట్ సందర్శించించారు.





## చీపురుపట్టి ఊడ్చిన ప్రధాని మోదీ..


### గాంధీ జయంతి వేళ స్వచ్ఛత కార్యక్రమం

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 1:ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. చీపురు పట్టి ఆయన చెత్తను ఊడ్చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆయన కొన్ని ఫోటోలు పోస్టు చేశారు. గాంధీ జయంతి అని, యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నానని, మీరు కూడా ఇలా స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నట్లు మోదీ తెలిపారు. స్వచ్ఛతా భారత్ మిషన్‌ను మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పోరుబందర్‌లో మాన్సూక్ మాండవీయ.. స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 3 గంటల్లో ఏకంగా రూ. 4 లక్షల సంపాదన..

### ఎలాగో తెలిస్తే షాకే...?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 1:కొందరికి రాత్రింబవళ్లు కష్టపడితేనే గానీ.. నెలకు రూ. 30 వేల జీతం రాదు. ఇంకొందరు తమ స్మార్ట్ వర్క్‌తో నెలకు లక్షల్లో సంపాదన గడిస్తారు. మరికొందరైతే వ్యాపారం ద్వారా ఆదాయాన్ని పెంచుకుంటూపోతారు. అయితే మీరప్పుడైనా.. కేవలం 3 గంటల్లో రూ. 4 లక్షలు సంపాదన ఆర్జించారా.? చాలా సింపుల్ బాసూ.! ఓ యువతి తన బుర్రకు పదునుపెట్టి.. ఈ డబ్బును అత్యంత సింపుల్‌గా సంపాదించింది. ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అదేంటో చూసేద్దామా..ఈ మధ్యకాలంలో అది వ్యాపారమైనా.. లేదా మరేదైనా సంస్థ అయినా.. జనాల్లోకి వెళ్లాలంటే.. సోషల్ మీడియా మార్కెటింగ్ తప్పనిసరి అయిపోయింది. ఇక్కడ ఈ యువతి




కూడా అదే పని చేసింది. దెబ్బకు 3 గంటల్లో లక్షాధికారి అయిపోయింది. శ్వేతా కుక్రేజా అనే యువతి సోషల్ మీడియా స్ట్రాటజీ ద్వారా 3 గంటల్లో రూ.4.40 లక్షలు జీతం తీసుకుంది. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా నెటిజన్లతో పంచుకుంది. 'ఈ నెలలో నేను ఒక క్లయింట్ నుంచి 5,200 డాలర్లు(దాదాపుగా రూ.4,40,000) అందుకున్నాను. అతడి సోషల్ మీడియా స్ట్రాటజీ కోసం కేవలం 3 గంటలు మాత్రమే పని చేశాను. ఇలాంటి రోజులు పనిని మరింత సంతృప్తికరంగా చేసేలా చేస్తాయి' అని ఆమె ట్విట్టర్‌లో రాసుకొచ్చింది. కాగా, ఈ పోస్ట్‌కు లక్షల్లో వ్యూస్ వచ్చిపడుతున్నాయి. 'ఇది అసలైన విజయం' అంటూ ఒకరు.. 'ఇదంతా చూస్తుంటే నేను కార్పోరేట్ జాబ్ మానేసి.. ఈ పని చేయాలనిపిస్తోంది' అని మరొకరు కామెంట్ చేశారు. లేట్ ఎందుకు మీరూ ఆ ట్వీట్‌పై ఓ లుక్కేయండి.

## హోటల్లో జంట రోమాన్స్ కేసు..తెల్లారేసరికి సీన్ ఇది..అసలేం జరిగిందంటే..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 1: వారిద్దరూ లవర్స్. ఇంట్లో తెలియకుండా ఒకరినొకరు వీలు కుదిరినప్పుడల్లా బయట కలుసుకుంటున్నారు. ఇటీవల ఈ ఇద్దరూ కూడా వీకెండ్ అని చెప్పి.. వేరే ఊరుకు ట్రిప్ ప్లాన్ చేసుకున్నారు. ఆ క్రమంలోనే ఓ హోటల్‌లో దిగారు. ఆపై ఇద్దరి మధ్య రొమాంటిక్ మూమెంట్స్ చోటు చేసుకున్నాయి. సీన్ కట్ చేస్తే.. తెల్లారేసరికి జరగరానిది జరిగింది. ఇంతకీ ఆ స్టోరీ ఏంటంటే.?మెడికల్ ఎమర్జెన్సీ తక్షణం అందకపోతే.. ప్రాణానికే ప్రమాదమవుతుందని మరోసారి తేలింది. 23 ఏళ్ల నర్సింగ్ గ్రాడ్యుయేట్ లైంగిక సంపర్కం తర్వాత తీవ్ర రక్తస్రావం కారణంగా మృతి చెందింది. ఈ ఘటనకు కారణమైన 26 ఏళ్ల వ్యక్తిని గుజరాత్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం, లైంగిక సంపర్కం జరిగిన సమయంలో మహిళ ప్రైవేటు పార్ట్‌కు గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం అయిందని నిర్ధారణ అయింది.సెప్టెంబర్ నెల చివరి వారంలో 26 ఏళ్ల వ్యక్తి తన గర్ల్‌ఫ్రెండ్‌తో నవ్‌సారిలోని ఓ హోటల్‌లో దిగాడు. ఆ సమయంలో వీరిద్దరూ శారీరికంగా కలుసుకున్నారు. అప్పుడే ఆ యువతి ప్రైవేట్ పార్ట్‌కు గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం అయింది. ఆస్పత్రికి తరలించడం లేదా అంబులెన్స్‌కి కాల్ చేయడం లాంటివి ప్రయత్నించకుండా.. సదరు వ్యక్తి ఓ గుడ్డముక్క ద్వారా రక్తస్రావాన్ని ఆపేందుకు ప్రయత్నించాడు. కానీ అదేం సాధ్యకాకపోవడం.. ఆ యువతి కొద్దిసేపటికే అపస్మారక స్థితిలోకి చేరి.. మరణించడం జరిగింది.నిందితుడు వైద్య సాయం కోసం ప్రయత్నించలేదని.. మొబైల్‌లో సుమారు 90 నిమిషాల పాటు రక్తస్రావం కంట్రోల్ చేయడానికి చేయాల్సిన నివారణలపై ఆన్‌లైన్‌లో సెర్చ్ చేశాడని పోలీసులు తెలిపారు. ఇక సంఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత, సదరు వ్యక్తి తన స్నేహితుడిని హోటల్‌కి పిలిచి, ఆమెను ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాడు. అయితే ఆస్పత్రికి చేరుకోగానే.. వైద్యులు ఆమెను పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. లైంగిక చర్య సమయంలో ప్రైవేటు పార్ట్‌కు బలమైన గాయం కావడంతో అధిక రక్తస్రావం జరిగి మహిళ చనిపోయిందని మృతురాలి పోస్టుమార్టం నివేదికలో తేలిందని నవ్‌సారి పోలీసులు స్పష్టం చేశారు. కాగా, నిందితుడ్ని అరెస్ట్ చేసి.. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## కొత్త పార్టీ ప్రకటించిన ప్రశాంత్ కిశోర్.. పార్టీ పేరు ఇదే..!



ఇయ్యాల్టి న్యూస్, బీహార్, అక్టోబర్ 1: బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించారు. 'జన్ సురాజ్' పార్టీ ని బుధవారం వెల్లడించారు. ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ.. తమ పార్టీ రెండేళ్లుగా క్రియాశీలకంగా ఉందని, ఎన్నికల సంఘం నుంచి కూడా ఆమోదం పొందిందని వెల్లడించారు. బీహార్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు స్పష్టం చేశారు. బీహార్‌లో 30 ఏళ్లుగా ఆర్జేడీ, జేడీయూ, బీజేపీలకే ఓట్లు వేస్తున్నారని. ఆ సంప్రదాయం అంతం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తమ పార్టీ రాజవంశానికి చెందినది కాదని తెలిపారు. జన్ సురాజ్ పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించినట్లు తెలిపారు. బీజేపీతో కలిసి పని చేసేందుకు పార్టీ ఏర్పాటు చేస్తున్నారంటూ వచ్చిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇక మద్యపాన నిషేధాన్ని రద్దు చేస్తామని చెప్పారు. అన్ని స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తోందని స్పష్టం చేశారు. పార్టీకి ఇండియన్ ఫారిన్ సర్వీస్ రిటైర్డ్ అధికారి మనోజ్ భారతి నేతృత్వం వహిస్తారని వెల్లడించారు. అధికారంలోకి వస్తే.. రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని నిలిపివేస్తామని.. దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని విద్యా రంగాన్ని మెరుగుపరచడానికి ఉపయోగిస్తామని చెప్పారు.

## దారుణం.. ఆడపిల్ల పుట్టిందనీ గోడకేసి కొట్టి చంపిన తండ్రి



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 1:ఆడపిల్ల అంటే ఛీత్కారం.. ఆడపిల్లంటే చులకన భావం.. తరతరాలుగా వస్తున్న అనవాయితేమో ఇది. నానాటికీ ప్రపంచం మునుముందుకు దూసుకుపోతుంటే.. దురాచారాల ముసుగులో భారత్ వెనక్కెనక్కిపోతుంది. అన్ని రంగాల్లో మగవారితో సమానంగా మహిళలు దూసుకుపోతున్నా.. కొందరు ఇప్పటికీ ఆడపిల్లలను భారంగానే భావిస్తున్నారు. వారిపట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. పుట్టీపుట్టగానే కళ్లు కూడా తెరవని పసికందులను కడతేర్చుతున్నారు. తాజాగా అలాంటి అమానుష ఘటన కాకినాడలో చోటు చేసుకుంది. ఆడపిల్ల పుట్టిందని తెలుసుకున్న ఓ తండ్రి అమ్మేస్తానని చెప్పాడు. అందుకు భార్య నిరాకరించడంతో పొత్తిళ్లలోని పసికందును అమాంతం గోడకేసి కొట్టి హతమార్చాడా కసాయి తండ్రి. వివరాల్లోకెళ్తే..కాకినాడలోని జగన్నాథపురం పప్పులమిల్లు ప్రాంతానికి చెందిన చెక్కా భవానీ అనే మహిళ భర్త కొన్నేళ్ల క్రితం మృతి చెందాడు. దీంతో ఆమె స్థానికంగా కేతా శివమణి అనే మరో వ్యక్తితో సహాజీవనం చేస్తోంది. వీరికి గతంలో కుమారుడు జన్మించాడు. ఆ బాలుడిని శివమణి మరో వ్యక్తి అమ్మే సొమ్ము చేసుకున్నాడు. 34 రోజుల క్రితమే వీరికి మరో ఆడ శిశువు జన్మించింది. ఆడపిల్ల పుట్టిందని అప్పటి నుంచి తీవ్ర అసంతృప్తితో ఉన్న శివమణి.. ఆడపిల్ల తనకు భారం అంటూ భవానీతో నిత్యం గొడవ పడేవాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి భవానీ వద్దకు వచ్చిన శివమణి.. మంచి బేరం కుదిరిందని, బిడ్డను అమ్మేస్తానని చెప్పాడు. దీంతో భవానీ బిడ్డను తనకు దూరం చేయవద్దని ప్రాదేయపడింది. శివమణి మొండిపట్టుపట్టడంతో బిడ్డను అమ్మేందుకు అంగీకరించేది లేదని భవానీ తెగేసి చెప్పింది.ఈ క్రమంలో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తీవ్ర కోపోద్రిక్తుడైన శివమణి మంచంపై నిద్రపోతున్న శిశువును తన చేతిలోకి తీసుకుని గోడకేసి కొట్టాడు. తీవ్రగాయాలపాలైన పసికందు అచేతనంగా నేలపై పడిపోయింది. తల్లడిల్లిన తల్లి స్థానికుల సాయంతో కాకినాడ జీజీహెచ్‌కు తీసుకెళ్లింది. అస్పత్రిలో చికిత్స పొందుతూ కాసేపటికే శిశువు మృతి చెందింది. బిడ్డ మృతి చెందిన విషయం తెలుసుకున్న శివమణి పరారయ్యాడు. దీనిపై సమాచారం అందుకున్న కాకినాడ వన్‌టౌన్ పోలీసులు సీఐ దుర్గారావు సంఘటనా స్థలానికి చేరుకుని, దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న నిందితుడు శివమణి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## బంగారం దోచుకొని.. ఆపై మహిళపై గ్యాంగ్ రేప్

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 1: ఒక అపార్ట్‌మెంట్‌లోకి చొరబడిన దొంగలు ఒక మహిళను బెదిరించి ఆమె ఆభరణాలు దోచుకున్నారు. ఆ తర్వాత ఆమె కుమార్తెను చంపుతామని బెదిరించి ఆ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 30న తెల్లవారుజామున 2 గంటలకు భువనేశ్వర్‌లోని మైత్రి విహార్‌లో ఒక ఇంట్లోకి దుండగులు చొరబడ్డారు. రెండేళ్ల కుమార్తెతో కలిసి నివసిస్తున్న 27 ఏళ్ల మహిళను కత్తితో బెదిరించారు. మొబైల్ ఫోన్ లాక్కున్నారు. ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు దోచుకున్నారు. ఆ తర్వాత రెండేళ్ల కుమార్తెను చంపుతామని బెదిరించి ఆ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న ఆ మహిళ 10 రోజుల క్రితమే ఆ ఫ్లాట్‌లోకి మారిందని పోలీసులు తెలిపారు. దొంగలు వెదురు కర్రల సహాయంతో ఆమె అపార్ట్‌మెం ట్‌లోకి ప్రవేశించి ఉంటారని అనుమానిస్తున్నారు. ఆ బిల్డింగ్ వద్ద సీసీటీవీ కెమెరాలు లేకపోవడంతో సమీప ప్రాంతాల్లోని ఫుటేజ్‌ను పరిశీలిసున్నట్లు పోలీస్ అధికారి చెప్పారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు.

## చంద్రయాన్-4 ద్వారా చంద్రుడి నుంచి మట్టి..

### ఇస్రో ప్లాన్ వింటే ఆశ్చర్యపోతారు!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 1: చంద్రుడి నుంచి మట్టి నమూనాలను తీసుకురావడానికి భారత్ సిద్ధమవుతోంది. 2029లో చంద్రయాన్-4 మిషన్ చంద్రుడిపైకి వెళ్లి అక్కడి నుంచి మట్టి నమూనాలను తీసుకువస్తుందని ఇస్రో తెలిపింది. ఈ మిషన్‌కు దాదాపు రూ.2,104.06 కోట్లు ఖర్చవుతుంది. చంద్రయాన్-3 విజయం తర్వాత భారత్ ఇప్పుడు తదుపరి మిషన్‌కు సిద్ధమవుతోంది. ఈ మిషన్ చాలా ప్రత్యేకమైనది, దీని కోసం ఇస్రో ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది.


### చంద్రయాన్-4 మిషన్‌లో 5 మాడ్యూల్స్

ఈ మిషన్ ఇస్రోకు చాలా ముఖ్యమైనది, ఎందుకంటే భారతదేశంలో అభివృద్ధి చేయబడిన అనేక కొత్త సాంకేతికతలు ఇందులో ఉపయోగించబడతాయి. ఈ మిషన్‌లో భారతీయ పరిశ్రమలు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ మిషన్ భారతదేశంలో కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది, సాంకేతిక అభివృద్ధిని కూడా ప్రోత్సహిస్తుంది. చంద్రయాన్-4 మిషన్ ఐదు వేర్వేరు మాడ్యూళ్లను కలిగి ఉంటుంది

### చంద్రుడి ఉపరితలం నుంచి మట్టి నమూనా

చంద్రునిపై దిగిన తర్వాత, డీఎం పై అమర్చిన రోబోటిక్ ఆర్మ్ సహాయంతో ల్యాండింగ్ సైట్ చుట్టూ 2-3 కిలోల మట్టి నమూనాలను సేకరిస్తారు. ఈ నమూనాలు ఏఎం లో ఉంచబడిన కంటైనర్‌కు బదిలీ చేయబడతాయి. ఇది కాకుండా, డ్రిల్లింగ్ మెషీన్ సహాయంతో ఉపరితలం దిగువ నుండి నమూనాలను కూడా సేకరించి, వాటిని ప్రత్యేక కంటైనర్‌లో ఏఎంలో ఉంచుతారు. నమూనాలను కలిగి ఉన్న కంటైనర్‌లు భూమికి తిరిగి వచ్చే సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా సీలు వేయబడతాయి. నమూనా సేకరణ యొక్క అన్ని దశలు వీడియో కెమెరాల ద్వారా పర్యవేక్షించబడతాయి.

## త్వరలోనే మూడో ప్రపంచ యుద్ధం?,,ఇజ్రాయెల్..ఇరాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తత



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 1:ఇజ్రాయెల్ దూకుడును లెక్కచేయకుండా చాలా కాలంగా సంయమనం పాటిస్తున్న ఇరాన్ మంగళవారం రాత్రి వరుస క్షిపణి దాడులకు పాల్పడింది. ఇరాన్ క్షిపణి దాడుల తర్వాత ఇజ్రాయెల్ ఆగ్రహంతో ఉంది. ఇరాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటానని బెదిరించింది. ఇప్పుడు ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలే ఇజ్రాయెల్ తదుపరి లక్ష్యమని వార్తలు వినిపిస్తున్నాయి. ఇది సంఘర్షణను మరింత తీవ్రతరం చేయడమే కాకుండా ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం వైపు తీసుకెళుతుందంటూ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్ ఇజ్రాయెల్ యొక్క అణు సైట్‌పై దాడిని అస్తిత్వ ముప్పుగా చూస్తుంది. అణ్వాయుధాలను కొనుగోలు చేయాలనే ఇరాన్ కల చాలా పాతది. అటువంటి పరిస్థితిలో, అటువంటి దాడుల తర్వాత ఇరాన్ వెనక్కి తగ్గదు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య సైనిక వివాదం తీవ్రమైతే, పశ్చిమ దేశాలు కూడా జోక్యం చేసుకుంటాయి.

### ఉక్రెయిన్, రష్యా మధ్య ఇప్పటికే కొనసాగుతున్న వివాదం

ఇరాన్ మిత్ర దేశాలు రష్యా, ఉత్తర కొరియా, చైనాలు కూడా ఇటీవలి పరిణామాలను గమనిస్తున్నాయి. రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాల మద్దతు ఉన్న ఉక్రెయిన్‌లో కూడా వివాదం ఉంది. ఇవన్నీ మూడో ప్రపంచ యుద్ధ భయాన్ని పెంచుతున్నాయి. ప్రపంచం ఇప్పటికే ప్రపంచ యుద్ధంలో చిక్కుకుందని, కేవలం వేరే రూపంలో ఉందని కొందరు నిపుణులు అంటున్నారు. దీన్నే 'హైబ్రిడ్ వార్' అని పిలుస్తున్నారు. ఇందులో రహస్య సైనిక కార్యకలాపాలు, అస్థిరపరిచే మిషన్లు, తప్పుడు సమాచారం, ఎన్నికల జోక్యం, హ్యాకింగ్ మొదలైనవి ఉన్నాయి.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
గురువారం 03 అక్టోబరు 2024



చూసి ముర్వాలే

## అవార్డు అందుకోవాలి.. బెయిల్ ఇవ్వాలంటూ కోర్టులో జానీ మాస్టర్ పిటిషన్!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 2:అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల నేపథ్యంలో పోక్సో కేసులో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్టయిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా తాను అవార్డు అందుకోవాలని, తనకు 5 రోజుల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. నార్సింగ్ పోలీసులకు ఇచ్చిన నాలుగు రోజుల కస్టడీ ముగియడంతో జానీని మళ్లీ ఉప్పరపల్లి కోర్టులో ప్రవేశపెట్టారు. అనంతరం అతడిని చంచల్ గూడ జైలుకు తరలించారు. 'నాకు ఇటీవల ఉత్తమ నృత్యదర్శకుడిగా అవార్డు వచ్చింది. దానికోసం ఢిల్లీ వెళ్లి అవార్డు అందుకోవాల్సి ఉంది. అందుకుగాను ఐదు రోజుల మధ్యంతర బెయిల్ ఇవ్వండి' అని జానీ కోర్టును కోరాడు. కాగా, ఈ పిటిషన్‌పై ఈ నెల 7న విచారణ చేపడతామని రంగారెడ్డి ఫోక్సో కోర్టు పేర్కొంది. మరోవైపు కొరియోగ్రాఫర్ బెయిల్ పిటిషన్‌ను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు కౌంటర్ పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. నిందితుడిని బయటకు వదిలితే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ అతడికి బెయిల్ మంజూరు చేయొద్దని తమ పిటిషన్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది.



మత్తెక్కించిన యాపిల్ బ్యూటీ...

## హన్సిక వయ్యారాలకు ఫిదా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 2:టాలీవుడ్ యాపిల్ బ్యూటీ హన్సిక మోత్వానీ చేసింది తక్కువ సినిమాలే అయినా విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. 2007లో అల్లు అర్జున్ నటించిన దేశముదురు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఈ ముద్దుగుమ్మ.ప్రస్తుతం హన్సిక గాంధారి చిత్రంలో నటిస్తోంది. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తోంది.



ఇద్దరు కూతుళ్లతో పవన్ కళ్యాణ్.. ఫొటోలు వైరల్..

## మొదటిసారి బయటకు వచ్చిన చిన్న కూతురు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 2: తాజాగా పవన్ కళ్యాణ్ తిరుమల వెళ్లారు. మంగళవారం రాత్రి కాలి నడకన అలిపిరి మార్గంలో పవన్ కళ్యాణ్ తిరుమలకు వెళ్లారు. అయితే తిరుమల దర్శనానికి పవన్ కళ్యాణ్ ఇద్దరు కూతుళ్లు వచ్చారు. పవన్ కళ్యాణ్ భార్య అన్నా లేజనోవా కూతురు పలీనా అంజని గతంలో ఎప్పుడో చిన్నప్పుడు మీడియాకు కనపడింది. మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత మొదటిసారి మీడియా ముందుకు వచ్చింది. పలీనా అంజని క్రిష్టియన్ కావడంతో టీటీడీ డిక్లరేషన్ మీద సంతకం పెట్టి దర్శనానికి వెళ్లారు. దీంతో పవన్ కళ్యాణ్ చిన్న కూతురు ఈమెనే అని ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇక ఇద్దరు కూతుళ్లతో కలిసి పవన్ కళ్యాణ్ మొదటిసారి కనిపించడంతో ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. ఆద్య, పలీనా అంజని ఒకేలా ఉన్నారని కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.



## అబ్బబ్బా శ్రద్ధా దాస్... వైట్ గౌనులో ఏంజెల్‌లా !

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 2:ఏంజెల్... మోడ్రన్ ఏంజెల్... అన్నట్టు రెడీ అయ్యింది శ్రద్ధా దాస్. క్యాజువల్ గా ఫ్రెండ్స్ తో కలిసి రెస్టారెంట్ కు వెళ్లిన ఫోటోలు షేర్ చేస్తే వైరల్ అవుతున్నాయి.



## బర్త్‌డే మంథ్ అంటూ.. హాట్ ఫోటోలు షేర్ చేసిన మంచు లక్ష్మీ?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 2:మంచు లక్ష్మీ బర్త్? డే మంథ్? అంటూ ఇన్?స్టాలో హాట్ ఫోటోలు షేర్ చేసింది. అయితే ఇదిలా ఉంటే ఈ భామ వయసు ఎంతో తెలుసుకోవాలని నెటిజన్లు చూస్తున్నారు. ఈ అక్టోబర్?తో ఆమె 47వ సంవత్సరంలోకి అడుగుపెడుతుంది. నాలుగు పదుల వయసు దాటిన లక్ష్మీ ఇప్పటికీ స్టైలిష్?గానే తన లుక్స్?ని మెయింటైన్ చేస్తుంది.

## అనుష్క వెడ్డింగ్‌కు వేళాయె.. క్రేజీ వార్తలో నిజమెంత..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 2: అక్కినేని నాగార్జున నటించిన సూపర్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది మంగళూరు భామ అనుష్కా శెట్టి . ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న రోల్స్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. అరుంధతి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ భామ బాహుబలి ఫ్రాంచైజీతో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకుంది.బాహుబలి తర్వాత సినిమాలు తగ్గించిన స్వీటీ మరి పెండ్లి పీటలెక్కేదెప్పుడంటూ సోషల్ మీడియాలో చాలా కాలంగా చర్చ నడుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా దీనికి సంబంధించిన వార్తే నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ భామ త్వరలోనే ఇక ప్రొఫెషనల్ లైఫ్‌కు బ్రేక్ ఇచ్చి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతుందట. తాజా టాక్ ప్రకారం అనుష్క దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్తతో ఏడడుగులు వేయనుందట.అనుష్క కుటుంబసభ్యులు ఈ సంబంధాన్ని కుదిర్చారని, తల్లిదండ్రుల పెండ్లి ప్రతిపాదనకు అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని వార్తలు వస్తున్నాయి. మరి ఈ వార్తలు కేవలం గాసిప్‌లాగే మిగిలిపోతాయా..? లేదంటే అధికారిక ప్రకటన ఏమైనా వస్తుందా..? అని చూడాలంటున్నారు సినీ జనాలు. గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది అనుష్క. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఈ భామ తెలుగులో , మలయాళంలో కథనార్ సినిమాలో నటిస్తోంది.



చూపులతో చంపేస్తోన్న 'మిస్టర్ బచ్చన్' బ్యూటీ

## భాగ్యశ్రీ లేటెస్ట్ ఫొటోస్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 2:రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన భాగ్యశ్రీ బోర్సే..ఆ మూవీపై చాలా ఆశలు పెట్టుకుంది..కానీ ఓ అడుగు వెనక్కు వేయాల్సి వచ్చింది..కాగా..తాజాగా ఆమె చూపులతో చంపేస్తూ వదిలిన పిక్స్ నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.



PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.